జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 96 | శనివారం 30 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## మట్టి గాజుల్లో డ్రగ్స్ స్మగ్లింగ్



హైదరాబాద్:ఆగస్టు 29(సందేశం టైమ్స్) : ప్రముఖ యూనివర్సిటీ డ్రగ్స్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు కూడా ఈ డ్రగ్స్ సరఫరా ముఠాల లక్ష్యంగా మారినట్టు పోలీసులు వెల్లడించారు. విచారణలో ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, మట్టి గాజులు, ఆయుర్వేద ఉత్పత్తుల వంటి సాధారణ వస్తువుల మధ్య హెరాయిన్, ఎఫిడ్రీన్ ప్యాకెట్లు దాచి పంపుతున్నట్టు తేలింది. 'పుష్ప' సినిమా తరహాలో పుస్తకాలు, మెడిసిన్, గాజుల ముసుగులో డ్రగ్స్ ను కొరియర్ ద్వారా అక్రమంగా తరలించడాన్ని పోలీసులు గుర్తించారు.

### మారుతీ కొరియర్స్ ద్వారా గంజాయి

తాజా విచారణలో ఓ ప్రముఖ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు, మారుతీ కొరియర్స్ ద్వారా 'ఓజీ గంజాయి' తెప్పించుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్ నగర శివారులో ఉన్న మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలకు డ్రగ్స్ తరచూ కొరియర్ పార్సిల్ రూపంలో చేరుతున్నట్లు తెలుస్తోంది.

### రూ.100 కోట్ల డ్రగ్స్ 10 కొరియర్ సంస్థలు

గత రెండు సంవత్సరాల్లో 10కి పైగా కొరియర్ కంపెనీల ద్వారా సుమారు రూ.100 కోట్ల విలువైన డ్రగ్స్ సరఫరా అయినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కొరియర్ సంస్థలు కమీషన్ ఆశించి డ్రగ్స్ ముఠాలకు సహకరిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో కొన్ని కొరియర్ సంస్థలపైనా కేసులు నమోదు చేశారు. డ్రగ్స్ సరఫరాలో వాటి పాత్రను నిశితంగా పరిశీలిస్తున్న పోలీసులు త్వరలో మరిన్ని అరెస్టులు చేసే అవకాశముందని తెలుస్తోంది.

### స్పెషల్ పోలీస్ టీమ్..

హైదరాబాద్ నగరంలోని విద్యార్థుల్లో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. డ్రగ్స్ సరఫరాదారుల ముఠాలను ధ్వంసం చేయాలని సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్లు సంయుక్తంగా పని చేస్తున్నాయి. విద్యాసంస్థల విద్యార్థులు కూడా ఈ మాదకద్రవ్యాల కుంభకోణంలో ఉండటం, కొరియర్ సంస్థలు సహకరిస్తుండటం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా




హైదరాబాద్,ఆగస్టు 29(సందేశం టైమ్స్) : ప్రముఖ సినీ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున, సీఎం సహాయనిధికి రూ. 10 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి వంగా సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా కూడా ఆయనతో పాటు ఉన్నారు. తామిద్దరూ కలిసి ముఖ్యమంత్రిని కలిసి ఈ సహాయాన్ని అందజేశారు.సామాజిక బాధ్యతతో భద్రకాళి ప్రొడక్షన్స్ తరఫున ఈ విరాళాన్ని అందజేయడం సామాజిక బాధ్యతలో భాగమని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెలిపారు. ప్రజల సంక్షేమానికి సీఎం సహాయ నిధి చేస్తున్న కృషికి తమవంతుగా చిన్న బహుమానంగా ఈ విరాళాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులు సామాజిక అంశాల్లో కూడా ముందుకు రావడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి అభినందన వ్యక్తం చేసినట్లు సమాచారం. సందీప్ రెడ్డి వంగా తెలుగు సినిమా దర్శకుడిగా ఎంతో గుర్తింపు పొందారు. 'అర్జున్ రెడ్డి', 'ఆనిమల్' వంటి చిత్రాలతో భారీ విజయాలు అందుకున్న ఆయన, సినిమా రంగంలో దూసుకెళ్తున్నారు.

## ఎస్టీ జాబితాలో లంబాడీ, సుగాలీ, బంజారాలు..
## కేంద్రానికి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు



హైదరాబాద్:ఆగస్టు 29(సందేశం టైమ్స్) : లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటిషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజికవర్గానికి అన్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా
## అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతా..



హైదరాబాద్,ఆగస్టు 29(సందేశం టైమ్స్) : అసెంబ్లీ సమావేశాలకు తాను హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లాడాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ట్రాఫిక్ ఆంక్షలు..
## వాహనదారులకు కీలక సూచన



హైదరాబాద్, ఆగస్టు 29(సందేశం టైమ్స్) : గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లిఫ్లై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు.

## విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి కొత్త డీజీ

హైదరాబాద్:ఆగస్టు 29(సందేశం టైమ్స్) : తెలంగాణ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి కొత్త డైరెక్టర్ జనరల్‌గా విక్రమ్ సింగ్ మాన్ ఐపీఎస్ (1998 బ్యాచ్) నియమితులయ్యారు. ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న కే.శ్రీనివాస రెడ్డి ఐపీఎస్ (1994 బ్యాచ్) స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగర అదనపు పోలీస్ కమిషనర్ (లా %ఒ% ఆర్డర్)గా పనిచేస్తున్న విక్రమ్ సింగ్ మాన్, ఇకపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు డీజీగా నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## కాళేశ్వరంపై చర్చ జరిగితే వారి బండారం బయటపడుతుంది: ఆది శ్రీనివాస్



ఆగస్టు 29(సందేశం టైమ్స్) : కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చ జరిగితే వారి బండారం బయటపడుతుందని ఆ పార్టీ నేతలు భయపడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని అడుగుతోంది. ఆనాడు అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ శాసనసభా పక్షం అడిగితే పట్టించుకోలేదు" అని అన్నారు.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం.. స్తంభించిన జనజీవనం..




హైదరాబాద్:ఆగస్టు 29(సందేశం టైమ్స్) : నగరంలోని పలు ప్రాంతాల్లో గంట సేపటి నుంచి ఏకధాటిగా భారీ వర్షం కురుస్తోంది. హిమాయత్ నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లకిడీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఐమాక్స్, ఎన్టీఆర్ గార్డెన్స్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ ప్రయాణం కోసం గంటల సమయం పడుతోంది. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో నగర వాసులకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. అవసరం ఉంటేనే తప్ప బయటకు రావద్దని స్పష్టం చేసింది.

# సూర్యాపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



ఆగస్టు 29(సందేశం టైమ్స్) : సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ శుక్రవారం పట్టణంలోని గిరి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యసిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలోని ఓపీ సేవలు, మలేరియా–డెంగ్యూ ర్యాపిడ్ టెస్ట్ కిట్ల లభ్యత, సీజనల్ వ్యాధుల కేసుల నమోదు పరిస్థితి వంటి అంశాలను సమీక్షించారు. ఏఎన్‌సీ రిజిస్టర్, ఫార్మసీ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి, ఆశావర్కర్లను జ్వరం సర్వే గురించి ప్రశ్నించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో సాధారణ డెలివరీలు ఎన్ని జరిగాయో కూడా తెలుసుకున్నారు. తరువాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి, వారి గణిత నోట్‌బుక్స్ పరిశీలించారు. విద్యార్థులను ఇంగ్లీష్ చదివించారు. ఏ సబ్జెక్ట్‌లోనైనా సందేహాలు ఉంటే టీచర్లను అడగాలని, అలాగే పదే పదే ప్రాక్టీస్ చేస్తే ఎక్కువ రోజులు గుర్తు ఉంటుందని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యత, బోధన పద్ధతులు, విద్యార్థుల హాజరు శాతం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకుని, తల్లిదండ్రులతో చర్చించి హాజరు శాతం పెంచాలని హెడ్‌మాస్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, మెడికల్ అధికారి శ్యామ్, ప్రధానోపాధ్యాయుడు యతిపతిరావు, ఉపాధ్యాయులు, స్టాఫ్ నర్స్ నాగమణి, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మ, ఏఎన్‌ఎం అరుణ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగిన వినాయక పూజలు.



సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గప్రతినిధి 29ఆగస్టు సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలో ని జోగిపేట లో వినాయక నవరాత్రి ఉత్సవాలను మూడవ రోజున పురస్కరించుకొని గురువారం వాసవి నగర్ కాలనీలో మహారాజ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆ యూత్ వారి ఆహ్వానం మేరకు నాయకులు జిన్న విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వర్ష బీభత్సవాల నుంచి అందరిని కాపాడాలని గణపయ్యని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కాలువతో ఘన సన్మానం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో చాపల శశికిరణ్, అఖిల్ యాదవ్, గుర్మీత్ సింగ్, వరుణ్, శివ, అఖిల్, ఓంకార్, సన్నీ, బన్నీ తోపాటు కాలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై సమీక్ష సమావేశం



సందేశం టైమ్స్:సంగారెడ్డిజిల్లా ప్రతినిధి ఆగస్టు 29 :సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబోయే గ్రామ పంచాయతీల రెండవ విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ – గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ , ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించుటకు చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు . గ్రామ పంచాయతీల రెండవ విడత ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు జిల్లా యంత్రాగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలని అన్నారు .ముఖ్యంగా పోలింగ్ స్టేషన్ , డ్రాఫ్ట్ లిస్ట్ పబ్లికేషన్, అలాగే గ్రామ పంచాయతీ డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టరల్ రోల్స్ , వార్డు వైస్ ఎలక్టరల్ లిస్ట్ అంశాలపై సమగ్రంగా చర్చించారు . ఒక కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుపరచే విధముగా సూచనలు జారీ చేశారు . ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొరపాట్లు, అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తేది 28.08.2025 నుండి 30.08.2025 వరకు తెలియజేయ వలసినదిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో సమస్య పరిష్కారం కానిచో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి గారికి అప్పీలు చేయవచ్చును. ఆ అప్పీలు 31.08.2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు . ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పాషా. బి .ఆర్. ఎస్. తారా సింగ్ . బిజెపి. మాణిక్ రావు . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. డేవిడ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఆపద్బాంధవుడు.!

### తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా.!!



సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఆగస్టు 29: శివంపేట మండల కేంద్రంలోని బిజిలి పూర్ గ్రామానికి చెందిన మొండి నర్సింలు కు సీఎం రిఫండ్ 51000 వేల రూపాయల చెక్కును. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో, శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి ప బ్బామహేష్ గుప్తా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, పజిల్, దొడ్ల అశోక్, మాజీ గ్రామ వార్డు సభ్యులు ముయ్యడి సింహం, మరియు పబ్బ మహేష్ గుప్త సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారెడ్డిపేటలోని 4వవార్డ్ లో ఘనంగా గణపతి పూజ



సందేశం టైమ్స్:పుల్కల్ మండల్ రిపోటర్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలో యువజన సంఘాల సభ్యులు వినాయక మండపాలను సుందరంగా అలంకరణ చేశారు. పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామంలోని 4వ వార్డ్ లో గణపతిని ప్రతిష్టించారు. మండల కేంద్రంలో ప్రతి గ్రామన మండపాలను అతి సుందరంగా ముస్తాబు చేశారు. పెద్దారెడ్డిపేట లోని 4వ వార్డ్ లో గణపతి కి 3వ రోజు పర్వేగారి నాగరాజు, ఈశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి పూజ నిర్వహించడం జరిగింది. పూజ అనంతరం తీర్థ ప్రసాదలు ఇవ్వడం జరిగింది

# నారాయణ ఖేడ్ డిపోను సందర్శించిన విజయ్ భాస్కర్



సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖే డిపో సందర్శించిన సంగారెడ్డి ప్రాంతీయ అధికారి విజయ భాస్కర్ నారాయణఖే డిపోను తనిఖీ చేయడం జరిగినది. అలాగే పులకుర్తి, శాలికి, న్యాల్కల్ రోడ్డును పరిశీలించడం జరిగినది. న్యాకల్ బస్టాండ్ ను తనిఖీ చేయడం జరిగినది. ఆర్ఎం వెంట డి ఎం మల్లేశయ్య. సంగారెడ్డి నుండి వచ్చిన ఆర్ఎంపీఏ కనకరాజు. సంగారెడ్డి నుండి వచ్చిన మెకానికల్ ఇంజనీర్ రాజు. ఆర్ఎం పర్సనల్ అసిస్టెంట్ మేనేజర్ శివరాం. డిపోలో రికార్డ్స్ తనిఖీ చేయడం జరిగినది నారాయణఖేడ్ అసిస్టెంట్ మేనేజర్ నరసింహులు నారాయణఖేడ్ మెకానికల్ ఇంజనీర్ దశరథ రావు విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ అలాగే డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఫైర్ అండ్ రెస్క్యూ వాహనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు

### -డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ కార్యాలయం ఎదుట ఈరోజు నూతన ఫైర్ అండ్ రెస్క్యూ వాహనం మరియు అంబులెన్సు వాహనాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు మరియు రైతులకు తెలియజేయునది ఏమనగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాకు మరియు ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక రెస్క్యూటీమ్ నారాయణఖేడ్ ఫైర్ స్టేషన్ లో ఏర్పాటు చేయడం జరిగింది కావున నియోజకవర్గంలో ఎక్కడైనా వర్షాల వలన ప్రజల ఇబ్బందులు ఎదురైతే అలాగే ఎక్కడైనా చెరువుల యొక్క వంతెనను తెగి ప్రజలకు ఇబ్బంది ఎదురైతే ఎక్కడికైనా ప్రయాణించే సమయంలో అకస్మాత్తుగా ప్రమాదానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్: 101 మరియు ఫైర్ ఆఫీసర్ కార్యాలయం మొబైల్ నెంబర్ 1)8712699392,2) 8712699393 నెంబర్లను



సంప్రదించి ఫైర్ ఆఫీసర్ యొక్క సేవలను మరియు ప్రభుత్వ సేవలను ఉపయోగించాల్సిందిగా కోరుతున్నామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఫైర్ ఆఫీసర్ బృందం మరియు ప్రత్యేక రిస్క్ టీం సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, బి రాజు నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు, తదితరులు ఉన్నారు

# ఉద్యోగ పదవీ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమం



సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29ఆగస్టు సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్వెల్లి లో పంగా నాగిరెడ్డి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఈరోజు 29 ఆగస్టు 2025 నాడు పదవి విరమణ చేయడం జరిగింది. విద్యారంగంలో 36 సంవత్సరాలుగా తమ బోధనాలతో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుని తీర్చిదిద్ది ఈరోజు పదవి విరమణ చేస్తున్న పంగ నాగిరెడ్డి గజి టెడ్ ప్రధాన ఉ పాధ్యాయులు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు మీయొక్క అపురూప సేవలను ఎప్పటికీ గుర్తు చేసుకుంటూ ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్న వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి పదవి విరమణ అంటే వృత్తి బాధ్యతల నుండి వైదొలగి ప్రవృత్తి మార్గం వైపు ప్రయాణిస్తూ విశ్రాంత జీవితాన్ని ఆయురారోగ్యాలతో ఉంటు, శేష జీవితాన్ని సుఖసంతోషాలతో ఉండాలని, వివిధ పాఠశాల ల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడడం జరిగింది. తనతో పనిచేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఉదోగవిరమణ అనేది చేసే వృత్తికే కానీ, జీవన విధానానికి కాదు మరవెల్లి పాఠశాల విద్యార్థులకు విద్యా బోధనలు చేసి విద్యార్థులకు పదవ తరగతి లో 100% సాధించడాని కృషి చేశాడు. మర్వెల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల మర్వెల్లి ఉపాధ్యాయ బృందము



ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం మర్వెల్లి గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల శివశరణ్ నాగిరెడ్డి ప్రధానోపాధ్యాయునికి. పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ మండలాల ఎంఈఓ లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల ఉ పాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, వివిధ గ్రామాల నాయకులు, మర్వెల్లి పాఠశాల విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## డబ్బు ఆడిస్తున్న ఇండో పాక్ క్రికెట్

'రక్తమూ, నీరూ కలిసి ప్రవహించవు' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పహల్గాం ఉగ్ర దాడి వెన్వెంటనే ఆరు దశాబ్దాల సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ పాకిస్థాన్‌కు చేసిన హెచ్చరిక అది. రక్తం నీటితో కలిసి ప్రవహించక పోవచ్చుగానీ అది తప్పకుండా క్రికెట్ క్రీడతో కలిసి కచ్చితంగా ప్రవహిస్తుంది. మరో పక్షం రోజుల్లో ఆసియా కప్ క్రికెట్ ప్రారంభమవనున్నది. క్రికెట్ అభిమానులు అందరూ మరీ ముఖ్యంగా భారత్%–%పాక్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌లకు మోదీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌లు ద్వైపాక్షిక సంబంధాలు, బహుళ పాక్షిక ఈవెంట్స్ మధ్య ఒక విలక్షణ వ్యత్యాసాన్ని కల్పిస్తాయని ప్రధానమంత్రి అన్నారు. అంతేకాకుండా అవి అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల ఆతిథేయిగా భారత్‌ను ఎక్కువగా ఇష్టపడేట్టు కూడా చేస్తాయని ఆయన అన్నారు.మోదీ ప్రభుత్వం సూత్రబద్ధంగా 2012 నుంచి అనుసరిస్తున్న అలిఖిత మార్గదర్శక సూత్రాలకే అంటిపెట్టుకుని ఉన్నది: ఆనాటి నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో ఆడుతున్నవి మాత్రమే. భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రీడా సంబంధాలు సుదృఢమవ్వాలని సుదీర్ఘకాలంగా ఆకాంక్షిస్తున్న క్రికెట్ అభిమానిగా ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ పట్ల ప్రభుత్వ వైఖరిని ఎటువంటి ఆక్షేపణ లేకుండా స్వాగతిస్తున్నాను. ఈ విశాల ఉపఖండాన్ని క్రికెట్ ఏకం చేస్తున్నది. భిన్న వర్గాల ప్రజల మధ్య స్నేహ బంధాలను నిర్మిస్తోంది. ప్రజల మధ్య స్నేహసేతువులను నిర్మించేవి, నిర్మించగలిగేవి ఆటలే కదూ? క్రికెట్ అభిమానిగా నా మధుర జ్ఞాపకాలలో ముఖ్యమైనవి భారత్%–%పాకిస్థాన్ మ్యాచ్‌లే. కోట్లా స్టేడియంలో అనిల్ కుంబ్లే పది వికెట్లు తీసుకోవడం, 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో సచిన్ టెండూల్కర్ అనితర సాధ్యమైన బ్యాటింగ్ నుంచి షార్జాలో జావేద్ మియాందాద్ చివరి బంతి ఆరు పరుగులు దాకా, ఇండో%–%పాక్ క్రికెట్ వీక్షకులలో అంతిమ భావోద్వేగ ఆశా నిరాశలను ప్రస్ఫుటీకరిస్తుంది. ఆ ఉద్విగ్నతలలో కలహశీల గత, వర్తమాన చరిత్రలు బంధితమవుతాయి. ఒక ఇమ్రాన్ ఖాన్, ఒక సునీల్ గవాస్కర్ మధ్య, ఒక షోయబ్ అఖ్తర్, వీరేంద్ర సెహ్వాగ్ మధ్య పోటాపోటీ ఆట క్రికెట్ సౌందర్యాన్ని కళ్లకు గట్టిస్తుంది. ఆ ప్రామాణిక క్రీడా నైపుణ్య ప్రభావం ఆటస్థలం ఆవల కూడా అమితంగా ఉంటుంది.అయితే ఇప్పుడు ఆసియా కప్ క్రికెట్ రేకెత్తిస్తున్న భావోద్వేగాలు భిన్నమైనవి. కేవలం రెండు నెలల క్రితమే సంభావ్య అణుయుద్ధం అంచుల నుంచి వెనక్కి వెళ్లిన రెండు దేశాల క్రికెట్ టీమ్‌ల మధ్య జరగనున్న మ్యాచ్ ఇది. పహల్గాంలో సంభవించింది మాటల్లో చెప్పలేని రాక్షస చర్య. ఆసేతు హిమాచలం సకల భారతీయులను కలవరపెట్టిన దురాగతమది. అయినప్పటికీ పాకిస్థాన్ సైనిక రాజ్యం ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాము స్వయంగా ప్రోత్సహించిన ఉగ్రవాదం సృష్టించిన మహా బీభత్సానికి ఆ సైనిక రాజ్యం ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి సుముఖత చూపలేదు. సామాన్య భారత పౌరులపై జరిగిన ఆ దాడిని 'తప్పుడు జెండా చర్య' (ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్ %–% నిజమైన బాధ్యులను దాచిపెట్టి మరొక పార్టీ లేదా సంస్థపై నిందమోపే ఉద్దేశంతో నిర్వహించే రహస్య చర్య)గా అభివర్ణించేందుకు ఒక మొరటు ప్రయత్నం జరిగింది. ఉగ్రవాద సంస్థ లష్కర్ ప్రేరిత 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' క్రూరత్వాన్ని యథావిధిగా కప్పిపుచ్చారు. పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత్ న్యాయబద్ధమైన ఆందోళనలను కనీస మాత్రంగానైనా అంగీకరించేందుకు కూడా తిరస్కరించడం జరిగింది. పహల్గాం ఘటనకు కొన్ని వారాల ముందు ద్విజాతి సిద్ధాంతాన్ని సంపూర్ణంగా సమర్థించిన పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ భారత్ పట్ల విషం చిమ్మడాన్ని కొనసాగిస్తూ ఉండగానే ఆయనకు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించారు.ద్రోహ బుద్ధితో వ్యవహరించే పాక్ సైనిక%–%రాజ్యం కుట్రలు, కుతంత్రాలకు అంతర్జాతీయ క్రికెటర్లు ఎలా స్పందించాలి? 'వెయ్యి గాయాల'తో భారత్ రక్తమోడేలా చేసేందుకు ప్రయత్నిస్తున్న రాజకీయ వ్యవస్థ అనాగరికత నుంచి స్ఫూర్తిదాయక క్రీడ క్రికెట్ విలక్షణత, స్వచ్ఛతను సంరక్షించడం సాధ్యమవుతుందా? సూత్రప్రాయంగా సాధ్యమే, వాస్తవంగా అయితే కానేకాదు. పహల్గాం దాడి తరువాత భారత ప్రజలకు సంఘీభావం, సహానుభూతి తెలుపుతూ పాకిస్థాన్ క్రికెట్ సమాజం నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. చేయకపోగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీది రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆ ఉగ్రవాద దాడికి భారత సైన్యానిదే బాధ్యత అని ఆరోపించారు. ఇటువంటి నిందారోపణ చేసింది ఆయన ఒక్కరే కాదు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ షాబాద్ షరీఫ్, ప్రభుత్వంలో మంత్రి కూడా అయిన మోహిసిన్ నఖ్వీ ఏమన్నారో చూడండి: 'పాకిస్థాన్ అణ్వాయుధ రాజ్యం. మాతో క్రికెట్ ఆడేందుకు తిరస్కరించే ధైర్యం భారత్‌కు లేదు. అలా తిరస్కరిస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో వారికి తెలుసు'.న్యూఢిల్లీ పట్ల పాకిస్థాన్ పాలనా వ్యవస్థలో ఎంత విరోధ భావం ఉన్నదో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ విద్వేష ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. సరే, మన దేశంలోనూ పాకిస్థాన్ పట్ల ఒంటికాలిపై లేచి ఆగ్రహోదగ్రులయ్యేవారు చాలా మంది ఉన్నారు. పాకిస్థాన్‌ను శాశ్వతంగా నిర్మూలించాలని వారు తరచు యుద్ధోన్మాద ప్రేలాపనలు పేలుతుంటారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వాఘాకు ఆవల, ఈవల మీడియా నిష్పాక్షికంగా వ్యవహరించ లేదు. భారతీయ మీడియా అయితే కొంచెం ఎక్కువ కలహశీలంగా వ్యవహరించింది కూడా. సంస్థాగతమైన ప్రవర్తనా నియమావళి పూర్తిగా కూలిపోయింది. న్యూస్ యాంకర్ల ప్రదర్శనాత్మక జాతీయవాదం ఇప్పుడు న్యూస్ టీవీ వ్యాకరణంలో అంతర్భాగమైపోయింది.

# బోరంచ పాఠశాలలో జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవం

### -ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జిల్లా అధ్యక్షులు





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేష్ కూమార్ సమక్షంలో జాతీయ క్రీడ మరియు తెలుగుభాష దినోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ పాల్గొని పాఠశాల పీడీ%ఛ%వ్యాయామ ఉపాధ్యాయుల రవికూమర్ మరియు తెలుగు ఉపాధ్యాయులు నర్సింహులు వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు మహేష్ కూమార్ మాట్లాడుతూ.. భారత హాకీ క్రీడలకు స్వర్ణ యుగాన్ని మరియు ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన క్రీడాకారుడిగా ఎదిగినటువంటి ధ్యాన్ చంద్ మనందరికీ స్ఫూర్తిదాయకమని అదేవిధంగా గ్రాంధిక భాషలో ఉన్న వచనాన్ని వాడుక భాషల్లోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారా భాషలో ఉన్న అందాన్ని , ఆనందాన్ని తెలియజెప్పిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి పుట్టినరోజును తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం, ఈ ఇద్దరి మహనీయుల స్ఫూర్తి తో వారి అడుగుజాడల్లో నడిచి వారి స్థాయికి చేరాలని విద్యార్థిని, విద్యార్థులు ఉద్దేశించి తెలపడం జరిగింది. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పీడీ రవికుమార్ మాట్లాడుతూ హాకీ క్రీడారంగంలో అద్భుతాలు సృష్టించి, హాకీ క్రీడకు ఒలంపిక్స్ అంతర్జాతీయ స్థాయిలో వన్నె తెచ్చి తన పేరు మీద భారత ప్రభుత్వం మేజర్ ధ్యాన్ చంద్ కేల్ రత్న అవార్డు ప్రకటించే స్థాయికి ఎదగడం అంటే సామాన్య విషయం కాదు అదేవిధంగా గిడుగు వెంకట రామమూర్తి కఠిన భాషను సరళమైన భాషగా అందరికీ అర్థమయ్యే, మాట్లాడగలిగి వచన సరళి కలిగిన భాషను ఉపయోగించడం ఒక రామ్మూర్తికి సాధ్యమైంది, ఈ ఇద్దరి మహనీయులు మనందరికీ ఆదర్శం, స్ఫూర్తి అని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ - నాణ్యతతో ఇండ్లు కట్టుకోవాలని కలెక్టర్ సూచన





సూర్యాపేట, ఆగస్టు 29 (సందేశం టైమ్స్): సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు ??, ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలని సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూర్యాపేట మున్సిపాలిటీకి చెందిన 48 వార్డుల నుండి 318 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి అని తెలిపారు. మంచి రోజు కావడంతో లబ్ధిదారులు ముగ్గులు వేసి వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని, నిర్మాణ పనుల ప్రతి దశలో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు.

బేస్‌మెంట్ పూర్తి కాగానే ?1 లక్ష,

గోడలు స్లాబ్ స్థాయికి వచ్చే సరికి ?1 లక్ష,

స్లాబ్ పూర్తి కాగానే ?2 లక్షలు,

ఇల్లు పూర్తయ్యాక ?1 లక్ష,

అని మొత్తం ?5 లక్షలు నాలుగు దశల్లో మంజూరు అవుతాయి అని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తామని, అయితే రవాణా ఖర్చులు లబ్ధిదారులే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సిమెంట్, ఇనుము, మేస్త్రీల వేతనాలు తదితర నిర్మాణ సామాగ్రి ధరలను అదుపులో ఉంచేందుకు ఆర్డీఓ స్థాయిలో ధరల మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ మేస్త్రీలు, వ్యాపారులతో చర్చించి ధరలు నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

లబ్ధిదారులు మోడల్ ఇళ్లను పరిశీలించి తక్కువ ఖర్చుతో, నాణ్యమైన నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ, పేదవారికి ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇంకా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవ్, హౌసింగ్ పీడీ సిధార్థ, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, హౌసింగ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర...

### -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 29ఆగస్టు: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర ఉందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండల కేద్రంలో ఆమే ఆకస్మిక పర్యటన చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను , బస్తి దవఖాన, అంగన్ వాడి కేద్రాన్ని పరిశీలించారు. ఈ అమే సందర్బంగా మాట్లడారు. విద్యార్థులు దారి తప్పకుండా క్రమశిక్షణతో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని అన్నారు. పాఠ్య, నోటు పుస్తకాల లభ్యత, డిజిటల్ బోధన విధానాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, జ్వర చికిత్స రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అదేశించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయతీల సిబ్బందితో కలిసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం, బరువు విరువరాలను కలెక్టర్ పరిశీలించారు.

అంగన్ వాడీ కేంద్రంలో అందజేస్తున్న పౌష్టికాహార నాణ్యతను పరిశీలించారు. అక్కడే భోజనం చేస్తున్న చిన్నారులను చూసి ఆమే ఆనందన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దార్ అనుదీప్, ఆర్ఐ ప్రమోద్, ఎంపీడీవో శంకర్, డాక్టర్లు సాయికిరణ్, కవిత తదితరులు ఉన్నారు.

# ప్రమాదంలో అరకు కాఫీ

**గిరిజన ప్రాంతంలో తొలిసారిగా బయటపడ్డ**
**కాఫీ బెర్రీ బోరర్ తెగులు**
**గుర్తించిన కేంద్ర కాఫీ బోర్డు శాస్త్రవేత్తలు**



చింతపల్లి,ఆగస్టు 29(సందేశం టైమ్స్): అరకు కాఫీకి కొత్త సమస్య వచ్చింది. గిరిజన ప్రాంతంలో తొలిసారి కాఫీ బెర్రీ బోరర్ తెగులు బయటపడింది. ప్రపంచవ్యాప్తంగా కాఫీ పంటను తీవ్ర స్థాయిలో నాశనం చేసే తెగులు కాఫీ బెర్రీ బోరర్ (హైపోథెనెమస్). కాఫీ బెర్రీ బోరర్ అనే కీటకం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. 2000లో ఈ తెగులును హవాయిలో గుర్తించారు. ఈ కీటకం కాఫీ కాయ/పండు దశలో రంధ్రం చేసుకుని లోపలకుప్రవేశిస్తుంది. కాఫీ పండు/కాయలో ఉన్న గింజను పూర్తిగా తొలిచివేసి సొరంగం మాదిరిగా చేసుకుని గుడ్లు పెడుతుంది. ఒక్కో కీటకం 50కి పైగా కాఫీ కాయ/పండు లోపల ఏర్పాటు చేసుకున్న సొరంగంలో గుడ్లు పెడుతుంది. 35 రోజులకు ఒక గింజ నుంచి 30-40 కీటకాలు బయటకు వస్తాయి. బయటకు వచ్చిన కీటకాలు ఇతర కాఫీ కాయల్లోకి ప్రవేశిస్తాయి. ఈ పద్ధతిలో కాఫీ కాయలు/పండ్లను కీటకాలు పూర్తిగా నాశనం చేస్తాయి. ఈ తెగులు అత్యంత ప్రమాదకరం. ఇది కాఫీ తోటల్లో వేగంగా వ్యాప్తి చెందుతుంది. పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధి అరకులోయ మండలం చినలబుడు పంచాయతీ పకనకుడి గ్రామంలో ప్రప్రథమంగా కాఫీ బెర్రీ బోరర్ తెగులును వారం క్రితం కేంద్ర కాఫీ బోర్డు అధికారులు గుర్తించారు. పకనకుడి గ్రామంలోని సిరగం సువర్ణకు చెందిన ఎకరా కాఫీ తోటలో గింజలకు కాఫీ బెర్రీ బోరర్ తెగులు కనిపించింది. పకనకుడి గ్రామంతో పాటు పరిసర మాలిసింగరం, మాలివలస, తుర్రయిగూడు, మంజగూడలోనూ కొన్ని మొక్కల్లో ఈ తెగులు కనిపించినట్లు కేంద్ర కాఫీ బోర్డు అధికారులు చెబుతున్నారు. కాఫీ బోర్డు శాస్త్రవేత్తలు, యుద్ధప్రాతిపదికన నివారణ చర్యలు ప్రారంభించారు. ఏజెన్సీ పదకొండు మండలాల్లో కాఫీ బెర్రీ బోరర్ తెగులు గుర్తించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నారు. ఈ తెగులుపై గిరిజన రైతులు అప్రమత్తం కావాలని కేంద్ర కాఫీ బోర్డు అధికారులు సూచిస్తున్నారు.

# డేటా సిటీ విశాఖ



**♦ నగరంలో మూడు డేటా సెంటర్ల ఏర్పాటు**
**♦ మొత్తం రూ.82 వేల కోట్ల పెట్టుబడులు**
**♦ 51 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్**
**♦ అంతకుముందే అదానీతో ఒక ఒప్పందం**
**♦ నెల కిందట సిఫీ టెక్నాలజీస్‌తోనూ చర్చలు**

విశాఖపట్నం -ఆగస్టు 29(సందేశం టైమ్స్):విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుపై గూగుల్ ఆసక్తి ప్రదర్శిస్తోంది. సంస్థ ప్రతినిధులు ఇందుకు అవసరమైన భూములను కూడా వచ్చి చూసుకున్నారు. భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్‌కు 200 ఎకరాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రెండు నెలల క్రితం వెల్లడించారు. ఇదే అంశాన్ని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించారు. 'విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వాస్తవమేనా? ఏపీ ప్రభుత్వం ఎటువంటి ప్రతిపాదనలు ఇచ్చింది?' అని ప్రశ్నించగా... కాపీ రైట్‌కు సంబంధించి చట్టాల సవరణపై చర్చలు జరుగుతున్నాయని, గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు అవుతుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ధారించారు. తాజాగా గూగుల్ విశాఖలో రూ.51 వేల కోట్లు పెట్టుబడి పెడుతుందనే వార్త ప్రచారంలోకి వచ్చింది. ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ వస్తుందని... ఇది దక్షిణ ఆసియాలోనే అతి పెద్ద డేటా సెంటర్ అవుతుందని తెలుస్తోంది.అదానీ డేటా సెంటర్...: అదానీ డేటా సెంటర్ ఏర్పాటు దిశగా 2019-2024లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే అడుగులు పడ్డాయి. అప్పుడూ, ఇప్పుడూ ఐటీ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ అదానీ గ్రూపుతో ఒప్పందం చేసుకొని రూ.70 వేల కోట్లతో డేటాసెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేసి కేవలం రూ.14,634 కోట్ల పెట్టుబడులనే అనుమతించింది. భూ కేటాయింపును 130 ఎకరాలకు పరిమితం చేసింది. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ డేటా సెంటర్ ఏర్పాటు ముందుకు కదల్లేదు. ఇప్పుడు మళ్లీ దీనిపై కదలిక వచ్చింది. ఈ సంస్థ 200 మెగావాట్లతో ఒక డేటా సెంటర్‌ను, 100 మెగావాట్లతో మరో సెంటర్‌ను ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. దీని ద్వారా 1,240 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దీని కోసం ప్రత్యేకంగా ఎస్‌పీవీ ఏర్పాటు చేశారు.రూ.16,466 కోట్లతో సిఫీ టెక్నాలజీస్: నెల రోజుల క్రితం ఐటీ శాఖ మంత్రి లోకేశ్ సిఫీ టెక్నాలజీస్‌కు చెందిన ఇన్ఫినిట్ స్పేసెస్ అనుబంధ సంస్థతో చర్చలు జరిపి విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పించారు. ఈ సంస్థ రూ.16,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. మొదటి దశలో రూ.1,466 కోట్లు వెచ్చిస్తారు. దీని ద్వారా 600 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

# ఆర్‌టిసి బస్సు దగ్ధం



ఎంవిపి కాలనీ (విశాఖ)ఆఆగస్టు 29(సందేశం టైమ్స్): విశాఖపట్నం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సు దగ్ధం అయింది. శుక్రవారం ఉదయం కూర్మన్నపాలెం నుంచి విజయనగరానికి వెళుతున్న ఆర్టిసి బస్సు నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలను గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేసి ప్రయాణికులను కిందకు దింపేశారు. అందరూ చూస్తుండగానే బస్సు కాలిపోయింది. ఇంజిన్ నుంచి మంటలు రావడంతోనే ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వేల్పుచర్లలో నాలుగు డెంగీ కేసులు

ముసునూరు, ఆగస్టు 29(సందేశం టైమ్స్): మండలంలోని వేల్పుచర్లలో నాలుగు డెంగీ కేసులు వెలుగు చూశాయి. ఒకే ఇంటిలో జంగం దీక్షిత(9), జంగం గీతిక(7)లతోపాటు చల్లా అఖిల్, రామాల చందులు కొన్ని రోజులుగా జర్వంతో బాధ పడుతున్నారు. వీరికి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయగా డెంగీగా నిర్ధారణ అయినట్లు వైద్యాధికారిణి డాక్టర్ షకీనా ఇవాంజలి తెలిపారు. ప్రస్తుతం బాధితులు ఆసుపత్రిలోనే చికిత్స పొందున్నారని, వారి ఆర్యోగం నిలకడగా ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యపరీక్షలు చేస్తున్నారు. ఇంటింటి ఫీవర్ సర్వేను చేపట్టారు. జర్వం లక్షణాలు ఉన్నవాళ్ళను గుర్తించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో పారుశుధ్యం అధ్వానంగా ఉందని, మురుగునీరు నిల్వలతో దోమలు పెరిగిపోయి, అనారోగ్యానికి గురి అవుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు, పాలకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటి వరకు ఒక్కసారి కూడా దోమల నివారణ మందును పిచికారీ చేయలేదని వారు అధికారులు, పాలకుల పనితీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలి




విజయవాడ(గాంధీనగర్), ఆగస్టు 29(సందేశం టైమ్స్): సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె తల్లి సుగాలి పార్వతి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వికలాంగురాలినైన తాను ఎనిమిదేళ్లుగ్లా పోరాడుతున్నా న్యాయం జరగడం లేదని కన్నీటిపర్యంతమయ్యారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులకు శిక్షపడేలా చేసి న్యాయం చేస్తానని పవన్ కల్యాణ్ గతంలో హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ఆయన స్పందించాలి. లేదంటే జనసేన పార్టీ కార్యాలయం ఎదుట అమరణ నిరాహారదీక్ష' అని పార్వతి చెప్పారు.


# దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి జైలు



కొత్తూరు, ఆగస్టు 29(సందేశం టైమ్స్)::నివగాం వద్ద రైసుమిల్లులో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి రాగోలు బాలకృష్ణకి కొత్తూరు కోర్టు న్యాయాధికారి కందికట్ల రాణి రెండేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించినట్టు ఎస్ఐ ఎండీ అమీర్ ఆలీ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. 2020 సంవత్సంలో నివగాంలోని ఓ రైసుమిల్లు తాళాలు విరగొట్టి రూ.20వేలు అపహరించుకుపోయాడు. దీనిపై అప్పటి దోనుబాయి ఎస్ఐ ఎండీ అమీరు ఆలీ కేసు నమోదు చేయగా, హిరమండలం ఎస్ఐ కూన గోవిందరావుతో కలిసి దర్యాప్తు చేపట్టి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష విధించినట్టు ఎస్ఐ అమీర్ ఆలీ తెలిపారు. వీపీ ఎల్.నాగభేషణరావు కేసును వాదించినట్టు తెలిపారు.

# ప్రేమ జంటలే టార్గెట్ !

**నిందితులను చూపుతున్న పోలీసులు**
**వారిని బెదిరించి దోపిడీ చేస్తున్న ముఠా అరెస్టు**



కర్నూలు క్రైం ఆగస్టు 29(సందేశం టైమ్స్):: నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ జంటలను బెదిరించి దోపిడీ చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ విక్రమసింహ, ఎస్ఐ మోహన్ కిషోర్ రెడ్డి తెలిపిన మేరకు వివరాలు ఇలా.. గోర్లగుట్ట నాగేంద్రుడు (ముజఫర్‌నగర్), కురువ రమేష్ (టీవీ9 కాలనీ), దూదేకుల మాలిక్ బాషా (దిన్నెదేవర పాడు)లు ముఠాగా ఏర్పడి ప్రేమ జంటలను వెంబడించి వారి ఫొటోలను తీసి బెదిరించేవారు. జంటల నుంచి డబ్బు, బంగారు బలవంతంగా లాక్కుని పరారయ్యేవారు. ఈ క్రమంలో ఈ నెల 19న ఓ యువతి తన స్నేహితుడితో కలిసి రాయలసీమ యూని వర్సిటీ వైపు వెళ్తుండగా.. హ్యాంగ్ అవుట్ హెూటల్ వద్ద నిందితులు వీరి ఆటోను ఆపారు. యువతి అతని స్నేహితుని ఫొటోలు తీసి మీ తల్లిదండ్రులకు చెబుతామని కత్తితో బెదిరించి బంగారు గొలుసు, నగదు లాక్కుని పరారయ్యారు. మరో రెండు రోజుల తర్వాత ఆ యువతికి ఫోన్ చేసి మరోసారి డబ్బు డిమాండ్ చేశారు. దీంతో యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితులను పోలీసులు గుర్తించి వారిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి కారు, స్కూటీ, పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు.

# టమోటాకు తెగులు. .రైతుకు దిగులు

**చెడిపోయిన కాయలు**
**వర్షం ప్రభావంతో కాయలకు మచ్చలు**
**%కూలీలచే కాయలను పారవేస్తున్న రైతులు**



తుగ్గలి, ఆగస్టు 29(సందేశం టైమ్స్): ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో టమోటా పంట దెబ్బతిని రైతులు నష్టపోయారు. మండలంలో ఈ ఖరీఫ్‌లో దాదాపు 2వేల ఎకరాల్లో టమోటా సాగు చేశారు. మొదట్లో వర్షాలు కురువకపోవడంతో రైతులు నీళ్లు పోసి మొక్కలను నాటారు. ఎన్నో ఇబ్బందులు, వ్యవ ప్రయాసలకోర్చి పంటను కాపాడుకున్నారు. మొక్కలు బాగా పెరగడంలో మంచి దిగుబడి వస్తుందని, దర కూడా బాగా ఉండటంతో ఈ ఏడాది కలిసొస్తిందని ఆశపడ్డారు.ముంచిన వర్షందిగుబడి వచ్చే సమయంలో 15 రోజుల పాటు వర్షాలు కురవడతో పంట దెబ్బతింది. టమోటా కాయలకు మచ్చ తెగులు సోకి కాయలు నాశనయ్యాయి. దీంతోపాటు చెట్టుకు కూడా తెగులు సోకడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.

# జేఎంబీ చర్చిలో మరోసారి వివాదం



ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 29(సందేశం టైమ్స్): ఒంగోలు జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి(జేఎంబీ)లో మరోసారి వివాదం చోటుచేసుకుంది. చర్చి ఆవరణలో నిర్వహిస్తున్న సమావేశం ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చెస(ఎసటీబీసీ) పాస్టర్స్ సమావేశాన్ని మరో వర్గం అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఎస్టీబీసీ ప్రతినిధి గంగవరపు భాస్కర్‌రావు నేతృత్వంలో సమావేశం జరుగుతుండగా,మరో వర్గానికి చెందిన గుర్రాల రాజ్‌విమల్, అతని స్నేహితులు అడ్డుకునే ప్రయత్నం ఘర్షణకు ప్రధాన కారణంగా నిలిచింది. టూటౌన్‌పోలీసులు రంగప్రవేశం చేసి, సమావేశాన్ని ఆపివేయాలని కోరారు. తమకు పూర్తి హక్కులు ఉన్నాయని, అందుకు సంబంధించిన కోర్టు ఆదేశాలు ఉన్నాయనిగంగవరపు భాస్కర్‌రావు వెల్లడించారు. అంతేగాక క్రైస్తవ ఆస్తులు అమ్ముకునే వ్యక్తులు ఫిర్యాదు చేస్తే ఎలా అడ్డుకుంటారని ఆయన ప్రశ్నించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమ మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. మరో వర్గానికి చెందిన గుర్రాల రాజ్ విమల్ మాట్లాడుతూ ఎస్‌టీబీసీ జీసీ మెంబర్‌గా తనను ఎన్నుకున్నారని, కాగా ఈనెల 23న చర్చి ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసుకోగా కొందరు ఆ కార్యక్రమం జరగకుండా చేశారని ఆరోపించారు. క్రైస్తవ ఆస్తులు అమ్ముకుంటున్నారని ఆరోపించిన వారు. అందుకు ఆధారాలు చూపించాలని సవాల్‌చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణ పరిస్థితి ఏర్పడింది. టూటౌన్ సీఐ శ్రీనివాసరావు జోక్యం చేసుకుని ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. కాగా రాజ్‌విమల్ వర్గానికి చెందిన కొందరు యువకులు పోలీసుల ఎదుటే దౌర్జన్యం చేయడంతోపాటు ఒకానొకదశలో పోలీసులపైనే తిరగబడటంతో లాఠీలకు పనికల్పించారు. కొన్నేళ్లుగా జెంఎంబీ చర్చిలో చోటుచేసుకుంటున్న వివాదాలు రోజురోజుకూ మరింత ఆజ్యం పోసుకుంటున్నాయని చర్చికి వచ్చేసే భక్తులు ఆవేదన చెందుతున్నారు.

# ఒంటరి మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు




సింగరాయకొండ, ఆగస్టు 29(సందేశం టైమ్స్): సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ 3వ లైన్‌లో ఈ నెల 23 తేదీ అర్ధరాత్రి ఒంటరి మహిళ చెరుకూరి సుబ్బాయమ్మ(57) హత్య చేసిన నిందితులు ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 3లక్షలు విలువచేసే 30 గ్రాముల బంగారు ఆభరణాలను, సెల్‌ఫోన్, రూ.960, ఏటీఎం కార్డును స్వాధీనం చేసుకున్నారు. సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ హజరత్తయ్య ఆ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు మేరకు..టంగుటూరు బుచ్చిరాజుపాలెం కాలనీకి చెందిన నత్తల మమత, మ?ధుమాల మాధురిలు అప్పు చేసి కుమార్తెల వివాహాలు చేశారు. ఆ పెళ్లిళ్ల తాలుకా అప్పు తీర్చడానికి సుమారు 8 ఏళ్లకిందట నుంచి సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని సుబ్బరామిరెడ్డి కాలనీలో నివాసం ఉంటూ పనులు చేసుకుంటుటున్నారు. వీరికి చేపల మార్కెట్ ఎదుట బంకు పెట్టుకొని జీవనం సాగిస్తూ వడ్డీ వ్యాపారం చేసే సుబ్బాయమ్మతో పరిచయం ఏర్పడింది. ఆమె నుంచి మమత రూ. 80వేలు, మా?ధురి రూ. 50వేలు అప్పు తీసుకున్నారు. మమత రూ.850, మాధురి రూ. 600లు ప్రతిరోజూ చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఆడబ్బును వసూలు చేయడానికి ఇరువురు మహిళల వద్దకు సుబ్బాయమ్మ విటులను పంపించి వ్యభిచారం చేయించి నగదు వసూలు చేసుకుంటుంది. ఈ క్రమంలో హత్యకు వారం రోజుల ముందు మమత, మాధవిలకు అనారోగ్య సమస్యలు తలెత్తడంతో సుబ్బాయమ్మకు రోజువారీ వడ్డీ నగదు చెల్లించలేకపోయారు. దీంతో ఆమె ఇరువురు మహిళలను నీచంగా మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేకపోయిన వ్యభిచారం చేసి తనకు నగదును చెల్లించాలని ఒత్తిడి చేసింది. దీంతో ఆమెపై మమత, ఆమె కొడుకు ముణికంఠ, మాధురి కోపం పెంచుకున్నారు. మమత యూటూబ్‌లో సీఐడీ సీరియల్స్ చూసి హత్య ఏలా చేయాలో ప?థకం రూపొందించింది.

# ఎసిబి వలలో పరిశ్రమల అధికారి



-గుంటూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 29(సందేశం టైమ్స్): పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ నిధుల విడుదలకు ఒక వ్యాపారి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసి ఎసిబికి పట్టుబడిన అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఉదంతంవెలుగు చూసింది. గుంటూరుకు సమీపంలో పరిశ్రమ నిర్వహిస్తున్న మండేపూడి కమలాకరరావుకు ప్రభుత్వం నుంచి రాయితీ నిధులు రూ.10 లక్షలు వచ్చేందుకు అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఎం.శ్రీనివాసరావు లక్ష డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒప్పందం చేసుకుని రూ.30 వేలు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు గుంటూరు జిల్లా పరిషత్ ఆవరణలో పట్టుకున్నారు. తన కార్యాలయంలో కాకుండా జిల్లా పరిషత్ వద్దకు కమలాకర్‌ను రమ్మని కోరిన శ్రీనివాసరావు రూ.30 సొమ్ము తీసుకుంటుండగా ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. కమలాకరావు ముందే ఎసిబి అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు మాటు వేసి పట్టుకున్నారు.

# పొగాకు నారుమళ్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

పొదిలి,ఆగస్టు 29(సందేశం టైమ్స్): పొగాకు నారుమళ్లకు రి జిస్ట్రేషన్‌లు తప్పనిసరి అని రీజినల్ సూపరింటెండెంట్ ఎం. నత్యశ్రీనివాస్ అన్నారు. మండలంలోని మాదాలవారిపాలెం, మూగచింతలపాలెంలో నారుమడులు సాగు చేస్తున్న యజమానులకు తగుసూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి విత్తనాలను ఎంపిక చేసుకుని తప్పనిసరిగా బోర్డు అనుమతితో పొగాకు సాగు చేయాలన్నారు. పొగాకు దేశీయంగా విదేశాల్లో మంచి గిరాకీ ఉందన్నారు. అయితే మార్కెట్లో ప్రస్తుతం ఉన్న విలువను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత పంట కాలానికి 142 మిలియన్ కిలోల ఉత్పత్తిని అనుమతించారని తెలిపారు. ఈ ఏడాది రైతు లు పొగాకు బోర్డు నిర్ణయించిన పరిమితిలోనే సాగుచేయాలన్నారు. పొగాకు పంట నియంత్రణలో భాగంగా నారుమళ్ల దశ నుంచే రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గరిష్టంగా ప్రతి రైతు రెండు హెక్టార్ల విస్తీర్ణం వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే ఎంఐఆర్‌సిపి సంస్థ వారు విత్తనాలను సరఫరా చేస్తారన్నారు. నవంబరు 30లోపు నారు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రీజనల్ క్షేత్ర సహాయకు లు వాతీలాల్, పొదిలి వేలం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్, క్షేత్ర సహాయకులు జీవన్, కే.ఆశాబీ, రైతులు పాల్గొన్నారు.

# వాలీబాల్ ఆటలో వివాదం యువకుని హత్య



మక్కువ:ఆగస్టు 29(సందేశం టైమ్స్): వాలీబాల్ ఆటలో తలెత్తిన స్వల్ప వివాదం కత్తిపోట్లకు దారి తీసి చివరకు యువకుడు సాగరపు కార్తీక్ (24) ప్రాణాన్ని బలి తీసుకుంది. ఈ ఘటన దేవరశెర్లం పంచాయతీ లావర్లుడిలో సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామంలో సాయంత్రం వాలీబాల్ ఆడుతున్న సమయంలో సాగరపు కార్తీక్, ఆది మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. దీంతో మద్యం మత్తులో సాగరపు ఆది ఇంట్లో కత్తి తీసుకుని సాగరపు కార్తీక్ ఇంటికి వెళ్లి పొడవడంతో తీవ్ర గాయాలైన కార్తీక్‌ను పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తల్లిదండ్రులు దాలిందొర, దమయంతమ్మ తీసుకువెళ్లారు. అయితే ఆసుపత్రి చేరుకునేసరికి కార్తీక్ మృతి చెందినట్లు తెలిసింది. దీంతో శవపంచనామా కోసం ఏరియా ఆసుపత్రిలో మృతదేహం ఉంచినట్లు తెలుస్తోంది. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద తల్లిదండ్రుల బోరున విలపిస్తున్నారు. పోలీసులు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పురుగు మందు డబ్బాలతో ఆందోళన



సత్తెనపల్లి రూరల్ ఆగస్టు 29(సందేశం టైమ్స్):విద్యుత్ సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్లు సబ్‌స్టేషన్‌కు తాళం వేసి పురుగు మందు డబ్బాతో ఆందోళన చేశారు. మండలంలోని కొమెరపూడి విద్యుత్ సబ్ స్టేషన్‌లో గ్రామానికి చెందిన చింత సుధీర్ బాబు, వజ్రాల వెంకట వీరారెడ్డి, షేక్ మహబూబ్ సుభాని, అన్నపురెడ్డి అఖిల్‌రెడ్డి షిఫ్ట్ ఆపరేటర్లుగా పని చేస్తున్నారు. అయితే వీరు తమను అన్యాయంగా విధులనుండి తొలగించారని సబ్ స్టేషన్‌కు తాళం వేసి పురుగు మందు డబ్బాతో బైఠాయించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, నాయకులు కె.పురుషోత్తం, కె.విజరు భాస్కర్‌రెడ్డి వీరికి మద్దతు తెలిపారు. అంబటి రాంబాబు, సుధీర్ భార్గవ్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో 34 మందిని షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమితులయ్యారని, వీరిలో 19 మందిని కూటమి ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. వారి స్థానంలో మళ్లీ 19 మందిని నియమించారని, వారి నుండి రూ.95 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. తొలగింపునకు గురైన వారికి ఆందోళనకు తాము అండగా ఉంటామన్నారు.

# దోమ కాటు..రోగాల పోటు




ఆగస్టు 29(సందేశం టైమ్స్):పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అన్నిచోట్లా దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దోమపోటుతో ప్రజలు రోగాలతో సతమతమవుతున్నారు. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్నారు. అయితే అధికారులు అరకొర నివారణ చర్యలకే పరిమితం అవుతుండడం వలన దోమల ఉధృతి మరింత పెరుగుతుంది. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ నేపథ్యంలో అనేక ప్రాంతాలు దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. పారిశుధ్య పనులు సక్రమంగా జరగని పరిస్థితి ఏర్పడింది. పల్లెలకు 15వ ఆర్థిక సంఘం నిధులను గత 4 నెలల నుంచి విడుదల చేయకపోవడంతో శానిటేషన్ పనులు అరకొరగానే సాగుతున్నాయి. కాకినాడ నగరపాలక సంస్థతో పాటు పలు మున్సిపాలిటీల్లో చెత్తను శుభ్రం చేసే పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో పట్టణాల్లో దోమ పోటు విపరీతంగా పెరిగిపోతుందంటూ ఆందోళన వ్యక్తం అవుతుంది.జిల్లాలో 22.50 లక్షల జనాభా ఉన్నారు. 44 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 620 ఆరోగ్య సచివాలయాలు, 10 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 23 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 100 మంది వైద్యులు, 1049 మంది పారా మెడికల్ సిబ్బంది పని చేస్తున్నారు. అయితే దోమల నియంత్రణకు అధికారులు అరకొర చర్యలకే పరిమితం అవుతున్నారన్న విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వర్షాల సీజన్ కావడంతో భారీ వానలు కురిస్తే ఇంటి ఆవరణలోని పూల కుండీలు, వాటర్ ట్యాంకులు, ఇంటిపై ఉన్న టైర్లు, ఖాళీ కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ డబ్బాల్లోనూ నీరు ఎక్కువగా నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. వీధులు, కాలనీలు, శివార్లు అనే తేడా లేకుండా దోమల దండయాత్ర చేస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో కొత్తగా అనేక భవనాలు, అపార్ట్‌మెంటు నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటి కింద ఉన్న నీళ్ల ట్యాంకులపై మూతలు లేకపోవడం, క్యూరింగ్ కోసం వాడిన నీరు రోజుల తరబడి నిల్వఉంచుతుంటంతో అవి డెంగీ (టైగర్) దోమలకు నిలయంగా మారుతున్నాయి. జిల్లాలో పలు పంచాయతీల్లో అధ్వాన్న పారిశుధ్యం నెలకొనడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. మైనర్ పంచాయతీల్లో నిధుల కొరత వేధిస్తున్నది. దీంతో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీల్లో సిబ్బంది కొరతతో సకాలంలో పనులు జరగక దోమలకు నిలయాలు పెరుగుతున్నాయి.

## గణేశ్ నిమజ్జనాల సందర్భంగా..
## నేటి నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్ సిటీ:ఆగస్టు 29(సందేశం టైమ్స్): నగరంలో పలు ప్రాంతాల నుంచి వచ్చే వరుస గణనాథుల నిమజ్జనాలను పురస్కరించుకొని ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా రోజుల్లో నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్నారు.

# తెలంగాణకు కొత్త రైలు మార్గం..



న్యూఢిల్లీ, ఆగస్టు 29(సందేశం టైమ్స్): తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కొత్తరైల్వే ప్రాజెక్టును మంజూరు చేసింది. సికింద్రాబాద్ (సనత్‌నగర్)–వాడి మార్గంలో 173 కి.మీ. పొడవైన 3, 4వ లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే రూ.12,328 కోట్ల విలువైన నాలుగు కొత్త రైల్వే ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సికింద్రాబాద్–వాడి మార్గం నిర్మాణానికి కేంద్రం రూ.5012 కోట్లు వెచ్చించనుంది. ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి కానుంది. 'ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర నిధి (పీఎం స్వనిధి)' పథకం పునర్నిర్మాణం, పొడిగింపునకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7332 కోట్లతో చేపట్టిన ఈ పథకాన్ని మార్చి 31, 2030 వరకు పొడిగించేందుకు ఆమోదముద్ర వేసింది.పథకంలో భాగంగా తొలి విడతలో ఇచ్చే రుణ పరిమితిని రూ.10 వేల నుంచి 15 వేలకు పెంచారు. రెండో విడతలో ఇచ్చే రుణ పరిమితిని కూడా రూ.20 వేల నుంచి 25 వేలకు పెంచారు. మూడో విడత రుణపరిమితి రూ.50 వేలను మాత్రం మార్చలేదు. అలాగే చిల్లర, టోకు వ్యాపార లావాదేవీల్లో డిజిటల్ చెల్లింపులను ఎంచుకునే వీధి వ్యాపారులకు రూ.1600 ప్రోత్సాహక నగదు అందించనున్నట్లు వివరించింది. కాగా, 2030లో కామన్వెల్త్ క్రీడా పోటీలను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించేందుకు బిడ్ వేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దేశంలో చివరిసారిగా 2010లో కామన్వెల్త్ పోటీలను నిర్వహించారు.

## పుచ్చలపల్లి మేనల్లుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆత్మహత్య



ఖమ్మం క్రైం,ఆగస్టు 29(సందేశం టైమ్స్):సీపీఎం వ్యవస్థాపక నేత, దివంగత పుచ్చలపల్లి సుందరయ్య మేనల్లుడు ఏపీలోని నెల్లూరుకు చెందిన దువ్వూరు చంద్రశేఖరరెడ్డి(77) బలవన్మరణానికి పాల్పడ్డారు. తెల్లవారుజామున 3:30గంటల సమయంలో ఖమ్మం రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఒంటరితనమే ఆయన ఆత్మహత్యకు కారణంగా తెలుస్తోంది. చంద్రశేఖర్‌రెడ్డి భార్య 25 ఏళ్ల క్రితం మరణించారు. వారి ఇద్దరు కుమార్తెలు అమెరికాలో స్థిరపడ్డారు. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌లోని ఓ వృద్ధాశ్రమంలో చేరారు.అయితే, 15రోజుల క్రితం ఆశ్రమాన్ని ఖాళీ చేశారు. కాశీ పర్యటన ముగించుకుని నెల్లూరు వెళుతున్నానని తనకు మనుమడు వరసయ్యే వ్యక్తికి తెలిపారు. రాత్రి ఖమ్మం రైల్వేస్టేషన్‌లో దిగిన ఆయన తెల్లవారుజామున ఖమ్మం రైల్వేస్టేషన్ సమీపంలో గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు.

## ఐసీడీఎస్‌లో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి: హైకోర్టు

హైదరాబాద్ఆగస్టు 29(సందేశం టైమ్స్):: ప్రభుత్వపరంగా మంజూరైన(శాంక్షన్డ్) ఐసీడీఎస్ ఉద్యోగాలు ఖాళీ ఉండగా ఆ స్థానంలో కాంట్రాక్టు ఉద్యోగులను నియమించుకొని, వారిని రెగ్యులర్ చేయకపోవడం తగదని హైకోర్టు అభిప్రాయపడింది. దశాబ్దాలపాటు వారితో పనిచేయించుకుని మళ్లీ కొత్తగా జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం అదే ఉద్యోగాలకు పోటీపడాలని చెప్పడం చెల్లదని స్పష్టం చేసింది. 265 ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గ్రేడ్–2 పోస్టులకు 2013లో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. అప్పటికే కాంట్రాక్టు పద్ధతిలో అదే ఉద్యోగాలు చేస్తున్న వారికి 15శాతం వెయిటేజీ ఇస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొంది. 2013 నాటికే ఆరు నుంచి పదిహేనేళ్లపాటు సర్వీసు చేసిన తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించకుండా అవే పోస్టులను రెగ్యులర్ నోటిఫికేషన్ ద్వారా భర్తీచేయడం చెల్లదని అంగన్వాడీ టీచర్ మీరాబాయి సహా దాదాపు 200 మంది ఐసీడీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులు 2013లోనే హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ చేపట్టింది. ఆర్టికల్ 226 కింద దాఖలుపడ్డ అధికారాల



ద్వారా పిటిషనర్ల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని ఆదేశాలు జారీచేస్తున్నట్లు పేర్కొంది. కాంట్రాక్టు పద్ధతిలో నియామకమైన నాటి నుంచి సర్వీసు లెక్కగట్టి పింఛను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని స్పష్టంచేసింది. వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించగా మిగిలిన పోస్టులను భర్తీచేసుకోవచ్చని తెలిపింది. అవినీతి, నిధుల దుర్వినియోగం, ఫోర్జరీ తదితర అభియోగాలపై సీఐడీ అరెస్ట్ చేసిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) మాజీ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు హైకోర్టు బెయిల్ ఇచ్చింది. అరెస్ట్ చేసి 45 రోజులు అవుతున్నా ఇంకా దర్యాప్తు కొనసాగుతుండటంతో బెయిల్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది.

## నిద్రిస్తున్న తల్లీకూతుళ్లకు పాముకాటు



సత్తుపల్లిరూరల్ ఆగస్టు 29(సందేశం టైమ్స్): నిద్రలో ఉన్న తల్లీకూతుళ్లను పాము కాటేయడంతో చిన్నారి మృతి చెందగా.. తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం చిన్నపాకలగూడెంలో జరిగింది. గూడేనికి చెందిన గౌర గోపి, మౌనిక దంపతులు, వారి చిన్న కుమార్తె లోహిత (5)తో కలిసి ఇంట్లో నేలపై నిద్రిస్తున్న క్రమంలో అర్ధరాత్రి 1 గంట సమయంలో చిన్నారితో పాటు తల్లిని కట్లపాము కాటు వేసింది. వారిద్దరిని సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. మౌనికకు ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## మైనర్ బాలిక హత్య కేసులో నిందితుడిని కస్టడీకి కోరుతూ పిటిషన్..




హైదరాబాద్:ఆగస్టు 29(సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలన సృష్టించిన కూకట్‌పల్లి మైనర్ బాలిక హత్య కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నట్లు పోలీసుల చెబుతున్నారు. ఈ మేరకు సహస్ర కేసులో నిందితుడిని కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. అయితే.. నిందితుడు ఓ కుందేలును పెంచుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. సహస్ర హత్య జరిగిన రోజే కుందేలు కూడా చనిపోయిందని విస్తుపోయే విషయాలు బయటపెట్టారు. సహస్ర హత్య చేసిన తర్వాత కుందేలుకు అనారోగ్యంగా ఉందని నిందితుడు హడావిడి చేసినట్లు చెప్పారు.అయితే ఆర్థిక కష్టాలతో ఉన్నా నిందితుడికి కుందేలు నిర్వహణకు డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయి..? కుందేలుకు అనారోగ్యంగా ఉందని హడావిడి చేసిన నిందితుడు.. కుందేలును ఏ డాక్టర్ వద్దకు తీసుకెళ్లాడు..? చనిపోయిన తర్వాత ఎక్కడ పాతిపెట్టాడనే ప్రశ్నలకు పోలీసులు సమాధానాలు రాబట్టే పనిలో పడ్డారు. గతంలో నిందితున్ని తోటి విద్యార్థులు బాడీ షేమింగ్ చేసినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఒంటరిగా ఉంటూ యూట్యూబ్లో క్రైమ్ స్టోరీస్, వెబ్ సిరీస్ చూస్తుండేవాడిని నిర్ధారించినట్లు చెప్పారు. అతని వద్దకు స్మార్ట్ ఫోన్ ఎలా వచ్చింది..? అందుకు అవసరమైన డబ్బులు ఎవరిచ్చారు..? ఎక్కడైనా చోరీలు చేశాడనే కోణంలో దర్యాప్తు చేయడానికి పోలీసులు నిందితుడిని కస్టడీకి కోరుతున్నట్లు వెల్లడించారు.కూకట్‌పల్లిలో ఇటీవల 10 ఏళ్ల బాలిక సహస్ర హత్య కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బ్యాట్ దొంగతనం చేసేందుకు వెళ్లిన పద్నాలుగేళ్ల పక్కింటి బాలుడే ఆ బాలికను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ఆధారాలతో సహా.. నిర్ధారించి నిందితున్ని జువైనల్ హోమ్‌కు తరలించారు. కేవలం బ్యాట్‌కోసం చిన్నారిని అతి కిరాతకంగా బాలుడు హత్య చేయడం, 27 కత్తిపోట్లు పొడవడం ప్రతి ఒక్కరినీ కలిచివేసింది.

## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్యాయత్నం



ఆగస్టు 29(సందేశం టైమ్స్):సౌదీ అరేబియాలో ఒక హైదరాబాదీ మహిళ దారుణానికి ఒడిగట్టింది. తన ముగ్గురు చిన్నారులను చంపి ఆపై ఆమె కూడా ఆత్మహత్యాయత్నం చేసింది. సౌదీ అరేబియాలోని అల్ ఖోబర్ నగరంలో హైదరాబాద్‌లోని టోలీచౌకీకి చెందిన సయ్యద్ హుమేరా అమ్రీన్ (33) కుమారులు సాదిఖ్ అహ్మద్(7), అదిల్ అహ్మద్(7), యూసుఫ్ అహ్మద్(3)తో ఉంటోంది.ఆమె తన ముగ్గురు పిల్లలను బాత్ టబ్‌లో ముంచి చంపేసింది. ఆ తర్వాత ఆమె కూడా ఆత్మహత్యాయత్నం చేసింది. సాయంత్రం ఇంటికి వచ్చిన భర్త మహ్మద్ షాహనవాజ్ ఇది చూసి కన్నీరుమున్నీరయ్యారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. తన భార్య మానసిక స్థితి సరిగా లేదని ఆయన చెబుతున్నారు.


## పశువులకు మేత వేసేందుకు వెళ్లి.. 'మానేరు'లో ఒకరి గల్లంతు



గంభీరావుపేటఆగస్టు 29(సందేశం టైమ్స్): నర్మాల ఎగువమానేరు సమీపంలో పశువులకు మేత వేసేందుకు వెళ్లిన ఆరుగురు రైతుల్లో ఒకరు గల్లంతుకాగా, మిగిలిన ఐదుగురు గురువారం క్షేమంగా బయటపడ్డారు. ఎగువన కామారెడ్డి, మెదక్ జిల్లాలో కూడవెల్లి, పాల్వంచ వాగుల ప్రవాహంతో నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టుకు భారీ వరద వచ్చి చేరింది. నర్మాలకు చెందిన ఆరుగురు రైతులు పంపుకాడి నాగయ్య, ద్యానబోయిన స్వామి, పిట్ల నర్సింహులు, పిట్ల మహేశ్, జంగం స్వామి, పిట్ల స్వామి ఉదయం 9 గంటలకు ప్రాజెక్టు సమీపంలో పొలం వద్ద పశువులకు మేత వేయడానికి వెళ్లారు. %తిరిగొచ్చే క్రమంలో ముందు వెళ్తున్న నాగయ్య మానేరు లోలెవల్ వంతెన రోడ్డు ప్రవాహంలో గల్లంతయ్యాడు. గమనించిన తోటి రైతులు అక్కడే వాగు ఒడ్డున ఉండిపోయారు. విషయం తెలుసుకున్న కలెక్టర్, ఎస్పీతోపాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చి సహాయక చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది. చిక్కుకున్న రైతులకు ఆహారంతో పాటు తాగు నీటిని డ్రోన్ ద్వారా అందించారు. దాదాపు 26 గంటల తర్వాత కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో మూడు నేవీ హెలీకాప్టర్లు రాగా, రైతులు సురక్షితంగా బయటపడ్డారు. కాగా, నాగయ్య ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతామని కలెక్టర్ తెలిపారు. కాగా, బాధిత రైతులు, గల్లంతైన నాగయ్య కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాఫ్సకాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పరామర్శించారు.



# క్రీడావార్తలు



## సబలెంక అల్కారజ్ ముందంజ




న్యూయార్క్: ఈ ఏడాది ఆఖరి గ్రాండ్‌స్లామ్ యూఎస్ ఓపెన్‌లో సీడెడ్‌ల పయనం సాఫీగా సాగుతోంది. గురువారం జరిగిన రెండో రౌండ్‌లో టైటిల్ ఫేవరెట్ అల్కారజ్ 6-1, 6-0, 6-3తో మాటియా బెలూసీ (ఇటలీ)పై గెలుపొందాడు. షెల్టన్ 6-4, 6-4, 6-2తో కరెనోపై, జ్వెరెవ్ 6-2, 7-6 (4), 6-4తో తిటీల్‌పై, టేలర్ ఫ్రిట్జ్ 4-6, 7-6 (3), 6-2, 6-4తో హారిసపై, జొకోవిచ్ 6-7 (7), 6-3, 6-3, 6-1తో సజ్జాపై, 17వ సీడ్ టియఫో 6-4, 7-5, 6-7 (10), 7-5తో మార్టిన్ దామ్‌పై నెగ్గి మూడో రౌండ్‌కు చేరారు. ఐదో సీడ్ జాక్ డ్రేపర్ ప్రత్యర్థికి రెండో రౌండ్‌లో వాకోవర్ ఇచ్చాడు.మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ సబలెంక 7-6 (4), 6-2తో కుడెర్మెటోవాపై సునాయాసంగా నెగ్గగా, లామెన్స్‌పై గెలిచేందుకు రెండో సీడ్ స్వియటెక్ 6-1, 4-6, 6-4తో మూడు సెట్లు పోరాడాల్సి వచ్చింది. ఇతర రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో పెగుల 6-1, 6-3తో బ్లింకోవాని, ఆండ్రీవా 6-1, 6-3తో పొటపోవాని, పోలిని 6-3, 6-3తో జోవిక్‌ని, రిబకినా 6-3, 7-6 (7)తో వలెంటోవాని ఓడించి ముందంజ వేశారు. అన్‌సీడెడ్ అన్ లీ 6-3, 6-3తో 16వ సీడ్ బెన్సిక్‌ని, మరో అన్‌సీడెడ్ టేలర్ టౌన్‌సెండ్ 7-5 6-1తో ఫ్రెంచ్ ఓపెన్ మాజీ విజేత జెలెనా ఓస్టాపెంకోని కంగుతినిపించారు.మెద్వెదెవ్‌కు రూ. 37 లక్షల జరిమానా: అనుచితంగా ప్రవర్తించిన రష్యా స్టార్ డానిల్ మెద్వెదెవ్‌కు టోర్నీ రెఫరీ రూ. 37 లక్షల జరిమానా విధించారు. ఫ్రాన్స్ ఆటగాడు బెంజమిన్ బోన్జీ-మెద్వెదెవ్ తొలి రౌండ్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఫొటోగ్రాఫర్ ఒకరు కోర్టులోకి వచ్చారు. దాంతో బోన్జీకి అంపైర్ గ్రెగ్ అదనంగా మొదటి సర్వీస్ ఇవ్వడంతో..మెద్వెదెవ్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. అంపైర్ వద్దకు వెళ్లి వాదన పెట్టుకోవడమేకాదు అతడిని దూషించాడు. ఇక..మ్యాచ్ ఓడిపోయిన తర్వాత అసహనంతో రాకెట్‌ను సైతం విరగ్గొట్టాడు. దాంతో అంపైర్‌తో వాగ్వాదానికి దిగినందుకు రూ. 26 లక్షలు, రాకెట్ విరగ్గొట్టినందుకు రూ. 11 లక్షల జరిమానాను మెద్వెదెవ్‌కు విధించారు.

## అదరగొట్టిన సింధు



పారిస్: గత కొంత కాలంగా ఫామ్ కోసం తంటాలుపడుతున్న భారత ఏస్ షట్లర్ పీవీ సింధు ఈ సీజన్‌లో తొలిసారి తన స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిచింది. అలనాటి పవర్ గేమ్‌ను మరోసారి ప్రదర్శించిన సింధు.. వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో రెండో సీడ్ వాంగ్ జి యి (చైనా)కు షాకిస్తూ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల డబుల్స్‌లో తొమ్మిదో సీడ్ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ జోడీ, మిక్స్‌డ్‌లో ధ్రువ్ కపిల జంట సంచలన విజయాలతో రౌండ్-8కు చేరుకొన్నాయి. గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో 15వ ర్యాంకర్ సింధు 21-19, 21-15తో వాంగ్ జి యిని వరుస గేముల్లో చిత్తు చేసింది. శుక్రవారం జరిగే క్వార్టర్స్‌లో పుత్రి కుసుమవర్దని (ఇండోనేసియా)తో సింధు తలపడనుంది. పురుషుల డబుల్స్ రౌండ్-16లో సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ 21-15, 21-17తో ఆరో సీడ్. చైనా జోడీ లియాంగ్ వి కెంగ్-వాంగ్ చాంగ్‌కు ఝలక్ ఇచ్చింది. తొలి గేమ్‌లో ఓడినా.. భారత జంట అద్భుతంగా పుంజుకొని మిగతా రెండు గేమ్‌లు గెలిచింది. ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట 19-21, 21-12, 21-15తో హాంకాంగ్‌కు చెందిన టాంగ్ చున్ మన్-సె యింగ్ సూట్‌పై నెగ్గింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో ప్రణయ్ 7-21, 21-17, 21-23తో వరల్డ్ నెం:2 అంటొన్‌సెన్ (డెన్మార్క్) చేతిలో పోరాడి ఓడాడు.

## నీరజ్‌కు రెండో స్థానం




జ్యూరిచ్ (స్విట్జర్లాండ్): డైమండ్ లీగ్ ఫైనల్లో భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా రెండో స్థానంలో నిలిచాడు. గురువారం జరిగిన ఈవెంట్‌లో ఆరో, ఆఖరి ప్రయత్నంలో నీరజ్ 85.01 మీటర్ల దూరం విసిరాడు. తొలి ప్రయత్నంలోనే 84.35 మీటర్లు దూరం విసిరిన చోప్రా ఆ తర్వాత తడబడ్డాడు. రెండో త్రోలో 82 మీటర్లు మాత్రమే నమోదు చేసిన నీరజ్.. మూడు, నాలుగు, ఐదు త్రోలు ఫౌల్ చేశాడు. జర్మన్ త్రోయర్ జూలియన్ వెబర్ 91.51 మీటర్లతో విజేతగా నిలవగా.. ట్రినిడాడ్ అండ్ టొబాగో అథ్లెట్ కెషోర్న్ వాల్కాట్ 84.95 మీటర్ల దూరంతో మూడో స్థానం దక్కించుకొన్నాడు. మొదటి రెండు త్రోలు వెబర్ 91 మీటర్లకుపైగా విసరగా.. మిగతా వారు అతడి దరిదాపులకు కూడా చేరుకోలేక పోయారు.

## గురుప్రీత్ గురి అదిరె




షిమ్‌కెంట్ (కజకిస్థాన్): ఆసియా చాంపియన్‌షిప్స్‌లో గుర్‌ప్రీత్ సింగ్ రెండు పసిడి పతకాలు కొల్లగొట్టాడు. జూనియర్ విభాగంలో తెలంగాణకు చెందిన మురళీధర్ నాయుడు స్వర్ణ, కాంస్యాలతో మెరిశాడు. 25మీ. స్టాండర్డ్ పిస్టల్ కేటగిరీ ఫైనల్లో గురుప్రీత్ స్వర్ణం, అమన్‌ప్రీత్ రజతం అందుకున్నారు. ఇక గురుప్రీత్, అమన్‌ప్రీత్, హర్ష్ గుప్తాతో కూడిన భారత జట్టు 25 మీ. స్టాండర్డ్ పిస్టల్ టీమ్ విభాగంలో స్వర్ణం నెగ్గింది.మురళీధర్ భళా..: జూనియర్ విభాగంలో మురళీధర్ నాయుడు రెండు పతకాలతో సత్తా చాటాడు. 25 మీ. స్టాండర్డ్ పిస్టల్ టీమ్ కేటగిరీలో మురళీధర్ నాయుడు, సూరజ్ శర్మ, ముకేష్‌తో కూడిన భారత త్రయం (1703 పాయింట్లు) స్వర్ణం చేజిక్కించుకుంది. ఇక 25 మీ. స్టాండర్డ్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో మురళీధర్ (568) కాంస్యం నెగ్గాడు. జూనియర్ పురుషుల 50 మీ. రైఫిల్ ప్రోన్‌లో సమీవుల్లా, కర్మాకర్, కుశాగ్ర త్రయం పసిడి పతకాన్ని సాధించింది.

## విశాఖలో నేటి నుంచి ప్రో కబడ్డీ



విశాఖపట్నం-స్పోర్ట్సు (ఆంధ్రజ్యోతి): విశాఖ పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వేదికగా శుక్రవారం నుంచి ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) సీజన్-12 జరగనున్నది. తొలి అంచెలో భాగంగా సెప్టెంబరు 11 వరకు ఇక్కడ పోటీలు నిర్వహిస్తున్నారు. బీచ్‌రోడ్డులోని ఐఎన్ఎస్ కురుసురా సబ్‌మెరైన్ వద్ద ట్రోఫీని ఆవిష్కరించారు. అనంతరం పీకేఎల్ చైర్మన్ అనుపమ గోస్వామితోపాటు 12 జట్ల సారథులు, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సుకు చెందిన ఆటగాళ్లు భారత సాయుధ దళాలకు నివాళు లర్పించారు. ఈ సీజన్‌లో అన్ని జట్లు పటిష్ఠంగా ఉన్నాయని తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్, తమిళ్ తలైవాస్ సారథి పవన్ సెహ్రావత్ అన్నారు. జొమాటో డిస్ట్రిక్ట్ వెబ్‌సైట్‌లో టికెట్ల అమ్మకాలు ప్రారంభించారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్-తమిళ్ తలైవాస్, 9 గంటలకు జరిగే రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్-పుణెరి పల్టన్ జట్లు తలపడతాయి.

## బీడబ్ల్యూఎఫ్ చాంపియన్‌షిప్‌లో క్వార్టర్ ఫైనల్స్ చేరిన పీవీ సింధు



తెలుగు తేజం, భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు మరోసారి సత్తా చాటింది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ జీ యాని స్ట్రెయిట్ గేమ్‌లలో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. 21-17, 21-15 స్కోర్‌తో సాధించిన ఈ అద్భుత విజయంతో, సింధు 2019 తర్వాత మళ్లీ ఈ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం విశేషం.30 ఏళ్ల సింధు అసాధ్యమని భావించిన సవాలును సునాయాసంగా అధిగమించింది. వాంగ్ జీ యా ఇటీవల అద్భుత ఫామ్‌లో ఉంది. చైనా ఓపెన్‌ను గెలుచుకోవడంతో పాటు ఆరు ఫైనల్స్‌కు చేరిన ఆమెను ఓడించడం అంత ఈజీ కాదు. అయినప్పటికీ, సింధు తన విశ్వాసంతో, నైపుణ్యంతో అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఈ టోర్నమెంట్‌లో ఆమె ఆడిన మూడు మ్యాచ్‌లలో ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా స్థిరమైన ప్రదర్శన కనబరిచింది. వాంగ్ జీ యాపై విజయంతో సింధు ఇప్పుడు టోర్నమెంట్‌లో ఫేవరెట్‌గా మారింది.సింధు ఇప్పుడు క్వార్టర్ ఫైనల్‌లో ఇండోనేషియాకు చెందిన ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ పుత్రి కుసుమ వార్దనితో తలపడనుంది. ఈ ఇద్దరూ గతంలో నాలుగు సార్లు తలపడగా, సింధు రెండు సార్లు విజయం సాధించింది. 2025లో పుత్రి అద్భుత ఫామ్‌లో ఉంది. ఆమె ఈ ఏడాది 39 మ్యాచ్‌లలో 27 గెలిచి, 12 ఓడింది. మరోవైపు, సింధు 21 మ్యాచ్‌లలో 9 గెలుపు, 12 ఓటములను చవిచూసింది.పుత్రి ఈ ఏడాది థాయ్‌లాండ్ మాస్టర్స్, స్విస్ ఓపెన్‌లలో మూడో స్థానం సాధించింది.

## గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్‌కు



సెయింట్ లూయిస్ (యూఎస్): భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. సింక్వెఫీల్డ్ కప్‌లో రన్నర్‌పగా నిలవడంతో ప్రజ్ఞానందకు గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్ బెర్త్ ఖాయమైంది. అమెరికా గ్రాండ్‌మాస్టర్ వెస్లీ సో సింక్వెఫీల్డ్ కప్ టైటిల్ దక్కించుకున్నాడు. తొమ్మిదో, తుది రౌండ్‌లో అబ్దుసత్తొరోవ్‌పై నెగ్గిన వెస్లీ సో..ప్రజ్ఞానంద, తన దేశానికే చెందిన కరువానాతో కలిసి 5.5 పాయింట్లతో సమంగా నిలిచాడు. దాంతో..ప్లేఆఫ్ నిర్వహించగా రెండు పాయింట్లకుగాను వెస్లీ 1.5 పాయింట్లు సాధించి కప్ అందుకున్నాడు. ఇక..టైబ్రేకర్‌లో లెవాన్ అరోనియన్ (అమెరికా)తో డ్రా చేసుకున్న ప్రజ్ఞానంద..కరువానపై నెగ్గి రన్నర్‌పగా నిలిచాడు.

## 26 పతకాలు ఖరారు



న్యూఢిల్లీ: చైనాలో జరుగుతున్న అంతర్జాతీయ యూత్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్లు 26 పతకాలు ఖాయం చేశారు. అండర్-17 కేటగిరీలో 20 మంది బాలురు, 20 మంది బాలికల బృందాలను భారత్ ఈ టోర్నీకి పంపింది.

# బిజినెస్



## పెరిగిన బంగారం ధరలు.. ఈ రోజు రేట్స్ ఎలా ఉన్నాయంటే..




ఇంటర్నెట్ డెస్క్: పండుగ సీజన్ కావడంతో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా నేడు మరోసారి పసిడి ధరలకు రెక్కలొచ్చాయి. ఈ వారంలో బంగారం ధర పెరగడం ఇది మూడోసారి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నిన్నటితో పోలిస్తే నేడు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,02,610కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా కాస్త పెరిగి రూ.94,060కు చేరుకుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ.76,960కు ఎగబాకింది. ఇక కిలో వెండి ధర కాస్త తగ్గి రూ.1,19,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర రూ.37,910గా ఉంది.అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం స్పాట్ రేట్ 3,400 డాలర్ల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విడుదల చేయనున్న గణాంకాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వెండి ధర కూడా స్థిరంగానే కొనసాగుతోంది.

## : జియో ఐపీఓ సహా కొత్త యుగానికి రోడ్‌మ్యాప్.. ముఖేష్ అంబానీ కీలక ప్రకటన



బిజినెస్ న్యూస్: రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన 48వ వార్షిక సర్వసభ్య సమావేశం ను ఘనంగా నిర్వహించింది. ఈ సమావేశంలో ఛైర్మన్ ముఖేష్ అంబానీ జియో ప్లాట్‌ఫామ్స్ అధ్యక్షుడు ఆకాష్ అంబానీ చేసిన ప్రకటనలు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ సమావేశం గణేష్ చతుర్థి సందర్భంగా జరిగింది. ఈ నేపథ్యంలో వాటాదారులకు ముఖేష్ అంబానీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జియో భవిష్యత్తు రోడ్‌మ్యాప్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్, ఆర్థిక ఫలితాల గురించి ప్రకటించారు.ఆకాష్ అంబానీ తన ప్రసంగంలో కస్టమర్ సేవల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మా కస్టమర్ సేవలు ఒక విభాగం కాదని, అది ఒక వాగ్దానమని ఆయన అన్నారు. జియో కస్టమర్ అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా, సంతృప్తికరంగా మార్చేందుకు ప్రతి టచ్‌పాయింట్‌ను పునఃరూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ఈవెంట్-ఆధారిత వ్యవస్థలు, ప్రారంభిత టెక్నాలజీ, జనరేటివ్ %ూ×% ద్వారా కస్టమర్ సమస్యలను త్వరగా పరిష్కరించడంతోపాటు, కచ్చితమైన సేవలను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

జియో భవిష్యత్తు రోడ్‌మ్యాప్

జియో భవిష్యత్తు లక్ష్యాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీని మెరుగుపరచడంపై దృష్టి సారించాయి. వాటిలో ప్రతి భారతీయుడిని కనెక్ట్ చేయడం: మొబైల్, హోమ్ బ్రాడ్‌బ్యాండ్ సేవల ద్వారా అందరికీ కనెక్టివిటీని అందించడం స్మార్ట్ హోమ్ సొల్యూషన్స్: జియో స్మార్ట్ హోమ్, జియోటీవీ, జియో టీవీ ఓఎస్, ఆటోమేషన్‌తో ప్రతి ఇంటిని డిజిటలైజ్ చేయడం వ్యాపారాల డిజిటలీకరణ: సులభమైన, స్కేలబుల్, సురక్షితమైన ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వ్యాపారాలను డిజిటల్‌గా మార్చడం విప్లవం: దృష్టితో సాంకేతికతలో నాయకత్వం వహించడం గ్లోబల్ విస్తరణ: భారతదేశం వెలుపల జియో స్వదేశీ సాంకేతికతను ప్రపంచానికి తీసుకెళ్లడంతో క్రమంలో 2026 మొదటి ఆరు నెలల్లో జియో ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) కోసం దరఖాస్తు చేస్తామని ముఖేష్ అంబానీ తెలిపారు. జియో గత 10 సంవత్సరాలలో 50 కోట్ల మంది కస్టమర్లను చేరుకుందని, ఇది దేశ ప్రజల వల్ల చేకూరిన ఘనత అని పేర్కొన్నారు.ముఖేష్ అంబానీ తన ప్రసంగంలో ని మన యుగంలోని కామధేనుగా అభివర్ణించారు. రిలయన్స్ ఇంధనం, రిటైల్, టెలికాం, వినోద రంగాలలో %ూ×%ని ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు చెప్పారు. క్లీన్ ఎనర్జీ, జెనోమిక్స్, %ూ×%లో జరుగుతున్న మార్పులు భవిష్యత్తులో వృద్ధిని నడిపిస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దు




న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై భారత కార్పొరేట్ వర్గాల్లోనూ అసహనం వ్యక్తమవుతోంది. ఈ బెదిరింపులకు ఏ మాత్రం లొంగకూడదని మారుతి సుజుకీ ఇండియా (ఎంఎస్‌ఐ) చైర్మన్ ఆర్‌సీ భార్గవ ప్రభుత్వాన్ని కోరారు. వాణిజ్యం కంటే దేశ గౌరవ మర్యాదలే ముఖ్యమన్నారు. ఈ కీలక సమయంలో దేశమంతా ఒక్కటిగా నిలవాలని కోరారు. మారుతి సుజుకీ ఇండియా వాటాదారుల 44వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని (ఏజీఎం) ఉద్దేశించి మాట్లాడుతూ భార్గవ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితికి ట్రంప్ సుంకాల పోటే కారణమన్నారు. దౌత్య సంబంధాల్లో సుంకాలను ఆయుధంగా ఉపయోగిస్తున్న తొలి నేత ట్రంపేనని భార్గవ విమర్శించారు. భారత్-బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ).. అమెరికాతో సహా ఇతర దేశాలతో కుదుర్చుకునే ఎఫ్‌టీఏలకు ప్రాతిపదికగా ఉండాలని భార్గవ స్పష్టం చేశారు. రేర్ ఎర్త్ మాగ్నెట్ల సరఫరాపై చైనా ఆంక్షలను ఒక హెచ్చరికగా తీసుకోవాలని కోరారు.

చిన్న కార్లకు మేలు: ప్రతిపాదిత జీఎస్‌టీ సంస్కరణలపైనా భార్గవ మాట్లాడుతూ.. ఈ సంస్కరణలు జీడీపీ వృద్ధి రేటు, ఉపాధి కల్పన వేగం పుంజుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. ఈ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లపై ప్రస్తుతం ఉన్న 28 శాతం జీఎస్‌టీ.. 18 శాతానికి తగ్గుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. అయితే దీనిపై ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉందన్నారు. చిన్న కార్లపై జీఎస్‌టీ 18 శాతానికి తగ్గిస్తే ఈ తరగతి కార్ల మార్కెట్ మళ్లీ పుంజుకుంటుందన్నారు. ప్రస్తుతం తమ ప్రయాణాల కోసం స్కూటర్లు, బైకులపై ఆధారపడిన అనేక మంది చిన్న కార్లు కొనేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. జపాన్ అనుభవమే ఈ విషయంలో మనకు ఆదర్శమన్నారు.

## సుంకాల సంకటం



**2 రోజుల్లో సెన్సెక్స్ 1,555 పాయింట్లు పతనం**
**రూ..69 లక్షల కోట్ల మార్కెట్ సంపద ఆవిరి**
**టెక్స్‌టైల్స్, రొయ్యలు, తోలు, జెమ్స్ అండ్ జువెలరీ షేర్లలో భారీగా అమ్మకాలకు పాల్పడిన మదుపరులు**

ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు స్టాక్ మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. భారత ఎగుమతులపై ట్రంప్ అదనంగా 25 శాతం జోడించి 50 శాతానికి పెంచిన సుంకాలు బుధవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈక్విటీ మదుపరులు ఎగుమతి ప్రభావిత కంపెనీల షేర్లలో పెద్దఎత్తున అమ్మకాలకు పాల్పడటంతో ప్రామాణిక ఈక్విటీ సూచీలు భారీగా నష్టపోయాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్‌ఐఐ) కూడా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచింది. దాంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ గురువారం మరో 705.97 పాయింట్లు పతనమై 80,080.57 వద్దకు జారుకుంది. నిఫ్టీ 211.15 పాయిం ట్లు కోల్పోయి 24,500.90 స్థాయికి పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి..వినాయక చవితి సందర్భంగా స్టాక్ ఎక్స్ఛేంజీలు బుధవారం సెలవు పాటించాయి. సుంకాల పోటుతో గడిచిన రెండు ట్రేడింగ్ సెషన్లలో (మంగళవారం, గురువారం) సెన్సెక్స్ 1,555.34 పాయింట్లు, నిఫ్టీ 466.85 పాయింట్లు క్షీణించాయి. రెండు రోజుల్లో ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.69 లక్షల కోట్లు తగ్గి రూ.445.17 లక్షల కోట్లకు (5.08 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.

## రష్యా చమురు దిగుమతులతో ప్రయోజనం కొంతే

న్యూఢిల్లీ: డిస్కౌంట్ ధరకు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న ముడి చమురుతో భారత్‌కు వార్షిక ప్రయోజనం కేవలం 250 కోట్ల డాలర్లేనని (సుమారు రూ.21,875 కోట్లు), దేశ జీడీపీలో 0.6 శాతానికి సమానమని బ్రోకరేజీ సంస్థ సీఎల్ఎస్ఏ గురువారం విడుదల చేసిన అధ్యయన నివేదికలో వెల్లడించింది. గతంలో పలు మీడియా కథనాలు అంచనా వేసిన 1,000-2,500 కోట్ల డాలర్ల (రూ.87,500-2,18,750 కోట్లు) స్థాయి భారీ లబ్ధితో పోలిస్తే చాలా తక్కువని పేర్కొంది. భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు. వినియోగదారు కూడా. రష్యా నుంచి దిగుమతిని నిలిపివేస్తే, భారత్ ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిమిత ప్రత్యామ్నాయాలపైనే ఆధారపడాల్సి ఉంటుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు అనూహ్యంగా పెరిగాయి.

## ఎగుమతిదారులకు అండగా ప్రభుత్వం



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటుతో దెబ్బతిన్న ఎగుమతి కంపెనీలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. గురువారం తనను కలిసిన భారత ఎగుమతిదారుల సమాఖ్య (ఫియో) జాతీయ అధ్యక్షుడు ఎస్‌సీ రల్హాన్ నాయకత్వంలోని ఎగుమతిదారుల బృందానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ కష్ట సమయంలో మీకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్టు సీతారామన్ చెప్పినట్టు ఫియో ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం ఆరేళ్ల పాటు అమల్లో ఉండేలా రూ.25,000 కోట్ల నిధితో ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం) పేరుతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు అధికార వర్గాలు చెప్పాయి.ఎగుమతుల కోసం ఈ కంపెనీలు తీసుకున్న రుణ వసూళ్లపై విరామం (మారటోరియం) ప్రకటించే విషయాన్నీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. వీటికి తోడు అమెరికా సుంకాల పోటును దృష్టిలో ఉంచుకుని ఇతర దేశాల మార్కెట్లపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. భారత్-బ్రిటన్ ఎఫ్‌టీఏ తరహాలో ఈయూ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్‌లతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలను త్వరితం చేస్తున్నట్టు అధికార వర్గాలు చెప్పాయి. మరోవైపు జీఎస్‌టీ సంస్కరణల ద్వారా దేశీయ వినియోగాన్ని పెంచి ఈ కంపెనీలకు అండగా నిలవాలని ప్రభుత్వం యోచిస్తోందిఅమెరికా సుంకాల పోటుతో ఎగుమతుల రంగంలో ఉన్న ఎంఎస్ఎంఈ కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. దీంతో ఈ కంపెనీలను ఆదుకునేందుకు అవి తీసుకునే రుణ చెల్లింపుల కోసం అత్యవసరంగా ప్రత్యేక రుణ చెల్లింపుల హామీ పథకం తీసుకువచ్చేందుకూ కసరత్తు చేస్తున్నట్టు అధికార వర్గాలు చెప్పాయి. అమెరికా ఆంక్షల ప్రభావం పెద్ద పెద్ద కంపెనీలపై కంటే

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006